
జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 90 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 17 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో



- లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో
- విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు గ్లోబల్ లీడర్లకు ఆహ్వానం
- ఏపీలో పెట్టుబడి అనుకూల విధానాలను వివరించనున్న మంత్రి
- గత 15 నెలల్లో వచ్చిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రస్తావన
- హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థలతో ప్రత్యేక భేటీలు
- రోడ్ షోకు హాజరుకానున్న 150 మందికి పైగా గ్లోబల్ కంపెనీల సీఈఓలు

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

## రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

- కలెక్టర్ల చూసే దస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానని సీఎం హెచ్చరిక
- రెండు నెలల్లో 100% ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాలని స్పష్టం
- కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు.


మిగతా 2లో

అమరావతి : ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్‌లైన్?లో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు



- జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.
- జగన్ పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టారని విమర్శించారు.

అమరావతి,సెప్టెంబరు16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో

# మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

ఢిల్లి : ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రేపు (సెప్టెంబరు 17) ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా, 2014లో ఆయనతో జరిగిన తొలి సమావేశంలోని మధుర జ్ఞాపకాలను నాగార్జున సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. ఆ భేటీలో మోదీ తనకు జీవితాంతం గుర్తుండిపోయే ఒక అమూల్యమైన సలహా ఇచ్చారని వెల్లడించారు. ఈ విషయమై నాగార్జున ఒక వీడియోను విడుదల చేశారు. 2014లో గాంధీనగర్‌లో తొలిసారి మోదీని కలిశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో మోదీ తనతో మాట్లాడుతూ,

- ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా నాగార్జున శుభాకాంక్షలు
- 2014లో తొలిసారి మోదీని కలిసిన నాటి జ్ఞాపకాలు వెల్లడి
- ఎంత ఎదిగినా వినయం వీడొద్దని ప్రధాని సలహా ఇచ్చారన్న నాగార్జున
- అభిమానులతో తాను నడుచుకున్న తీరును మోదీ గుర్తుచేయడంపై ఆశ్చర్యం
- మన్ కీ బాత్' లో ఏఎన్నార్ ను స్మరించుకున్నారని వెల్లడి
- భారత్ కు మళ్లీ మీరే కావాలంటూ ఆకాంక్ష



## ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

- జైషే మహమ్మద్ కమాండర్ కీలక వ్యాఖ్యలు
- మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలు ముక్కలయ్యారన్న జైషే మహమ్మద్ కమాండర్
- సాయుధ మిలిటెంట్ల భద్రత నడుమ సభా వేదికపై సంచలన కామెంట్స్



ఢిల్లి : భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద సంస్థలు కకావికలమైన విషయం మరోసారి రుజువైంది. స్వయంగా జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ కమాండర్ ఇలియాస్ కశ్మీరీ ఈవిషయాన్ని తాజాగా ఓ సభ వేదికగా వెల్లడించాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**'మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'**

'మాపై వేసిన ఉగ్రవాదపు ముద్రను గుండెలపై మోస్తూ ఈ దేశం (పాకిస్థాన్) కోసం, మిగతా..2లో

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

- ప్రతి నియోజకవర్గంలో ఆరు వరకు ఆలయాలు నిర్మించాలని టీటీడీ నిర్ణయం
- బ్రహ్మోత్సవాలను పరిశీలించనున్న ఇస్రో
- 10 రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు మిగతా..2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- దెహ్రాదూన్‌ను ముంచెత్తిన వరదలు

- 8 మంది కార్మికులు మృతి!
- మరోసారి క్లౌడ్ బరస్ట్?- పలువురు గల్లంతు



ఢిల్లి : ఉత్తరాఖండ్ దెహ్రాదూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్?ఎఫ్?, ఎస్?డీఆర్?ఎఫ్? బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

విద్యాసంస్థలకు సెలవులు

దెహ్రాదూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మిగతా..2లో

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది



- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు
- మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనలో మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని విమర్శ

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- హైదరాబాద్ మెట్రోలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా తెలంగాణ ప్రభుత్వం నియమించింది.
- ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.



గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.

హైదరాబాద్,సెప్టెంబరు16 : హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ

**ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది



- గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

"నా స్నేహితుల పిల్లలు మిమ్మల్ని ఫోటో అడిగినప్పుడు, మీరు ఎంతో ఆప్యాయంగా దగ్గరకు పిలిచి ఫోటో దిగారని వాళ్లు నాతో చెప్పారు. మీ చుట్టూ భద్రత ఉన్నా మీరు అలా చేయడం వాళ్లకు బాగా నచ్చింది" అని అన్నారని నాగార్జున గుర్తు చేసుకున్నారు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ మోదీ, "మీలో ఉన్న ఆ వినయాన్ని, సహానుభూతిని ఎప్పటికీ వదులుకోవద్దు. మనిషికి అవి చాలా ముఖ్యం" అని తనకు సలహా ఇచ్చారని నాగార్జున పేర్కొన్నారు. ఆ చిన్న విషయాన్ని కూడా మోదీ గుర్తుపెట్టుకుని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయనను స్మరించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నాగార్జున తెలిపారు. దేశం కోసం మోదీ తన వ్యక్తిగత జీవితాన్ని, ఎన్నో కోరికలను త్యాగం చేశారని నాగార్జున ప్రశంసించారు. ప్రధాని మోదీకి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, "సర్, మీరు ఆరోగ్యంగా ఉండాలి. భారతదేశానికి మీరు మళ్లీ కావాలి, దేశానికి మీ అవసరం ఉంది" అని నాగార్జున తన వీడియోలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ఆలయాల వరకు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా, 24 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 24న మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పది రోజుల పాటు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఈనెల 28న జరిగే శ్రీవారి గరుడ సేవకు సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తుల రద్దీలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు, వారి భద్రత కోసం తొలిసారిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర బోర్డు సభ్యులతో కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ను ఆవిష్కరించారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది

గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించింది. కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కు ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసిన తీరును (స్పీడ్ ఆఫ్ డూయింగ్), పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న విధానాలను వివరించనున్నారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులు వచ్చాయని, పరిశ్రమల కోసం లక్ష ఎకరాలతో ఇండస్ట్రియల్ క్లస్టర్లను సిద్ధం చేశామని ఆయన తెలియజేస్తారు. ఈ పెట్టుబడులను రాబోయే ఏడాదిలో రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేయనున్నారు. రోడ్ షోలో భాగంగా మంత్రి లోకేశ్ ఏపీలోని పెట్టుబడి అవకాశాలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తారు. ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సైయంట్, లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు.

## ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

# రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు ఆక్టోబరు చివరినాటికి సిద్ధం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అత్యుత్తమ పరిశ్రమ, యూనివర్సిటీ, బ్యాంకు లీడ్ పార్టనర్?గా ఓ ఎకోసిస్టంను తయారు చేయాలని సూచించారు. టెక్నాలజీ అంశాలపై అక్టోబరు నెలలో మంత్రులు, హెచ్ఓడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. సీసీటీవీ అనలటిక్స్, ఆర్టీఐహెచ్ పైనా కలెక్టర్ల సదస్సులో చర్చించారు. నవంబరులోగా డేటాలేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలు ఎక్కడ ఇంప్రూవ్ చేసుకోవాలో కూడా రియల్ టైమ్?లోనే చెప్పేలా వ్యవస్థ ఉండాలని దిశానిర్దేశం చేశారు. బ్యాండ్ విడ్త్?లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్?తో పనిచేసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. క్వాలిఫికేషన్ కలిగిన యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని వివరించారు. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని తెలిపారు. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ శాఖలు అందించే వివిధ సేవలకు సంబంధించి సర్వీస్ రేటింగ్ చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ



సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. ఐటీ, క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త ఎక్కడా కనిపించకూడదు: కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా, అది రాష్ట్రమంతా వర్తింపచేయండని సూచించారు. ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దండని ఆదేశించారు. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. స్వచ్ఛత అంటే క్లీన్లీనెస్ ఒక్కటే కాదని, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీరోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవని, మేజిక్ డ్రెన్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని ఆదేశించారు.

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- డెహ్రాదూన్‌ను ముంచెత్తిన వరదలు

మొదటి పేజీ తరువాయి

తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

### కార్మికుల మృతి?

ప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్?గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియాలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### వరదలో చిక్కుకున్న కార్మికుల వీడియో

### నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం

అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి



ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు. 'ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.

### ధామికి మోదీ ఫోన్?

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

మొదటి పేజీ తరువాయి



దేశ సరిహద్దులను కాపాడటం కోసం మేం ఢిల్లీతో పోరాడాం. కాబూల్‌తో పోరాడాం. కాందహార్‌తో పోరాడాం. అన్నింటినీ త్యాగం చేశాం. మే 7న బహవల్‌పూర్‌పై భారత్ జరిపిన దాడిలో జైషే మహ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, వారి పిల్లలు ముక్కలు ముక్కలైపోయారు' అని ఉర్దూలో ఇలియాస్ కశ్మీరీ వ్యాఖ్యలు చేశాడు. ఈ సభా వేదికపై ప్రసంగిస్తుండగా ఇలియాస్ కశ్మీరీ పక్కన, వెనుక, ముందు అంతటా ముసుగు ధరించిన సాయుధ మిలిటెంట్లు కాపలాగా ఉండటం గమనార్హం.

### బహవల్‌పూర్‌పై భారత్ ఎందుకు ఎటాక్ చేసింది?

బహవల్‌పూర్ విషయానికొస్తే, ఇది పాకిస్థాన్‌లోని 12వ అతిపెద్ద నగరం. జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు ఈ నగరమే ఆయువుపట్టు. లాహోర్‌కు దాదాపు 400 కి.మీ దూరంలో బహవల్‌పూర్ ఉంది. ఈ నగరంలో జామియా మస్జిద్ సుబహానల్లా ఉంది. దీన్నే స్థానికులు ఉస్మానో అలీ క్యాంపస్ అని పిలుస్తుంటారు. బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాను ప్రధాన కేంద్రంగా చేసుకొని జైషే మహమ్మద్ ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2000 దశకం తొలినాళ్లలో జైషే మహమ్మద్ ఉగ్రసంస్థను మౌలానా మసూద్ అజర్ స్థాపించాడు. పాక్ ఉగ్రవాదులను కశ్మీర్‌లో జిహాద్ కోసం ఉసిగొల్పాడు. గత కొన్ని దశాబ్దాల్లో భారతగడ్డపై జరిగిన ఎన్నో ఉగ్రవాద దాడుల వెనుక మసూద్ అజర్ హస్తం ఉంది. అతడిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అందుకే బాహ్య ప్రపంచానికి మొహం చూపించకుండా, పాకిస్థాన్‌లోనే రహస్యంగా మసూద్ అజర్ జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ కారణాల వల్లే 'ఆపరేషన్ సిందూర్' వేళ ఈ ఏడాది మే 7న బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాపై భారత ఆర్మీ భీకర దాడులు చేసింది. నిఘా వర్గాల పక్కా సమాచారంతోనే ఈ ఎటాక్ చేసింది. భారత్ దాడి తర్వాత ఉగ్రవాది మసూద్ అజర్ వెక్కివెక్కి ఏడ్చాడని పాక్ మీడియాలో కథనాలు వచ్చాయి. భారత సైన్యం ఆపరేషన్‌లో తన ఫ్యామిలీకి చెందిన 10 మంది చనిపోయారని అతడు స్వయంగా వెల్లడించాడంటూ ఆయా కథనాల్లో ప్రస్తావించారు. భారత్ దాడి జరిపినప్పుడు వారంతా జామియా మస్జిద్ సుబహానల్లా లోపలే ఉన్నట్లు వెల్లడైంది.

### అజర్ ఆచూకీపై బిలావల్ భుట్టో కీలక వ్యాఖ్యలు

బహవల్‌పూర్‌పై భారత్ దాడి చేసిన నెల తర్వాత, జూన్‌లో పాకిస్థాన్ అగ్ర రాజకీయ నేత బిలావల్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాది మసూద్ అజర్ ఎక్కడున్నాడో తమకు తెలియదన్నారు. ఒకవేళ అజర్ ఆచూకీపై భారత్ సరైన సమాచారాన్ని అందిస్తే, పాక్ సంతోషంగా అరెస్టు చేస్తుందని ఆయన ప్రకటించారు. పాక్ గడ్డపై అజర్ ఎక్కడున్నాడో చెప్పాలని భారత్‌ను ప్రశ్నించారు.

### పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

జమ్ముకశ్మీరులోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్ 22న భీకర ఉగ్రదాడి జరిగింది. ఉగ్రవాదులు మతం గురించి అడిగి మరీ 26 మంది భారతీయ పర్యటకులను దారుణంగా హత్య చేశారు. ఈ దాడిలో చనిపోయిన వారిలో ఒక క్రైస్తవ టూరిస్టుతో పాటు ఒక స్థానిక ముస్లిం వ్యక్తి కూడా ఉన్నారు. ఎం4 కార్బైన్లు, ఏకే 47 గన్‌లతో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 2008 నాటి ముంబయి తర్వాత, భారత్‌లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. అందుకే దీన్ని భారత సర్కారు సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడిలో పాల్గొన్న వాళ్లంతా పాక్ ఉగ్రవాదులేనని భారత్ గుర్తించింది. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మే 7న ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం మొదలుపెట్టింది. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. దీన్ని పాకిస్థాన్ సైన్యం కూడా ధ్రువీకరించింది. బహవల్‌పూర్‌తో పాటు కోట్లీ, మురీద్కేలలోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమైనట్లు వెల్లడైంది.

## దళితవాడల్లో 1000 ఆలయాలు నిర్మాణం - టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

**టీటీడీ పాలకమండలి నిర్ణయాలు వెల్లడించిన ఛైర్మన్ బీఆర్ నాయుడు - మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామని వెల్లడి**



తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్?లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్?తో కలిసి ఛైర్మన్ బీఆర్? నాయుడు మీడియాకు వెల్లడించారు మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యం: దళితవాడల్లో వెయ్యి ఆలయాలను నిర్మించేందుకు తీర్మానించినట్లు బీఆర్? నాయుడు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఆరు ఆలయాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు నిధులను వినియోగించి, మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించామని ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న అంకురార్పణ, 24న మీనలగ్నంలో ధ్వజారోహణ జరగనుంది. 24 నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు 24న స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పీఏసీ- 5 వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా గరుడసేవ రోజున మూడు లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, బ్రహ్మోత్సవాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల చిత్రీకరణ కోసం ఒక ముంబయి సంస్థ ముందుకొచ్చి ఉచితంగా ఈ సేవ చేయనున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల రద్దీపై ఎప్పటికప్పుడు శాటిలైట్ పిక్చర్లు తీసుకుని క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను తొలిసారి ఇస్రో పరిశీలించబోతోందని వెల్లడించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్?లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను లెక్కించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని, బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని వెల్లడించారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందు బాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా 27వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నామన్నారు. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రోజంతా తెరిచే ఉంటాయని వెల్లడించారు. నిరాధార ఆరోపణలు చేస్తే క్రిమినల్ కేసులు: అంతేకాకుండా, టీటీడీపై నిరాధార ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీయాలని ప్రయత్నించే ఎవరైనా ఉంటే, వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు భక్తుల సౌకర్యం, మత పరిరక్షణ, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా కీలకంగా నిలవనున్నాయి.

# సంపాదకీయం

## తగ్గింపులు సరే, క్షమాపణలు ఏవీ

కేంద్ర ప్రభుత్వానికి తుదకు వివేకోదయమయింది. ఈ సెప్టెంబర్ 3న ప్రభుత్వం విస్తృత శ్రేణి వస్తువులు, సేవలపై పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను హేతుబద్ధీకరించి, తగ్గించింది. శుభం. జీఎస్టీ ఇప్పుడు 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్' భావన (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే అనేకానేక పరోక్ష పన్నులను ఒకే ఒక పన్నుగా సమైక్యపరచడం)కు సన్నిహితంగా ఉన్నది, సందేహం లేదు. పలువురు రాజకీయవేత్తలు, ఎంతో మంది వ్యాపారవేత్తలు, వివిధ సంస్థలు, (నాతో సహా) వ్యక్తులు ఎందరో వస్తు సేవల పన్ను అనేది గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ వలే ఉండాలని ఎనిమిదేళ్లుగా వాదిస్తూ వస్తున్నారు. ఆగస్టు 2016లో రాజ్యాంగ (122వ సవరణ) బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు రాజ్యసభలో నేను ఆ చర్చలో పాల్గొన్నాను. ఆనాటి నా ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉటంకించడం అప్రస్తుతం కాదు. నేను ఇలా అన్నాను: "వస్తు సేవల పన్నును అమలుపరచాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని తొలుత అధికారికంగా ప్రకటించింది డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వమేనన్న వాస్తవాన్ని ఆర్థికమంత్రి అంగీకరించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. 28, ఫిబ్రవరి 2005న ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో జీఎస్టీని తొలిసారి ప్రకటించారు. వస్తుసేవల పన్నులో నాలుగు ప్రధాన అంశాలు ఉన్నాయి....." "122వ రాజ్యాంగ సవరణ బిల్లులోని చాలా ముఖ్యమైన విషయాన్ని తరచి చూడదలుచుకున్నాను. మనం పరోక్ష పన్ను గురించి వ్యవహరిస్తున్నామన్న విషయాన్ని దయచేసి మరచిపోవద్దు. పరోక్ష పన్ను అనేది నిర్వచనం రీత్యా ఒక తిరోగామి పన్ను (పన్ను మొదట్లో చెల్లించేది ఒకడు. అంతిమంగా దాని భారాన్ని భరించేది మరొకడు అయినప్పుడు ఆ పన్నును పరోక్ష పన్ను అంటారు). ఏ పరోక్ష పన్ను అయినా ధనికులు, పేదలు ఒకే రీతిలో చెల్లించేదిగా ఉంటుంది.... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక ఇలా పేర్కొంది: 'అధికాదాయమున్న దేశాలలో సగటు జీఎస్టీ రేటు 16.8 శాతం. భారత్ లాంటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఇప్పుడిప్పుడే ఆవిర్భవిస్తున్న భారత్ లాంటి దేశాలలో సగటు జీఎస్టీ రేటు 14.1 శాతం'. ప్రపంచ వ్యాప్తంగా 190కు పైగా దేశాలలో జీఎస్టీ అనేది ఏదో ఒక రూపంలో ఉన్నది. అది సగటున 14.1 శాతం%-%16.8 శాతం మధ్య ఉన్నది...." "పన్నురేట్లను మనం తక్కువగా ఉంచవలసిన అవసరమున్నది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను పరిరక్షించి తీరాలి... 'రెవెన్యూ తటస్థ రేటు' (రెవెన్యూ న్యూట్రల్ రేట్ %-% జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణ తరువాత ప్రభుత్వం సేకరించే మొత్తం పన్ను ఆదాయం మునుపటిలాగే ఉండేందుకు దోహదం చేసే ప్రామాణిక పన్ను రేటు)ను కనుగొనడం ద్వారా ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను కాపాడాలి... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సహా ఆర్థిక నిపుణులతో సంప్రతింపులు, సమాలోచనలతో రెవెన్యూ తటస్థ రేటు 15 నుంచి 15.5 శాతంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. దరిమిలా ప్రామాణిక పన్నురేటు 18శాతంగా ఉండాలని సూచించారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక నుంచి గ్రహించే కాంగ్రెస్ పార్టీ ఆ ప్రామాణిక పన్ను రేటు 18 శాతం ఉండాలని కోరిందని నేను మళ్లీ చెప్పుతున్నాను..." "ప్రజల శ్రేయస్సు కోసం వారి తరపున ఎవరో ఒకరు మాట్లాడాలి కదా. ప్రజల పేరిట నేను అడుగుతున్నాను: మీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సిఫారసు చేసిన రేటునే అమలుపరచండి. ప్రామాణిక పన్ను రేటు 18 శాతం మించకుండా చూడండి... ప్రామాణిక పన్ను రేటు 18 శాతంగా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు పరిరక్షించబడతాయని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు తన నివేదికలో సుసంగతంగా వాదించారు. అది ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుంది. పన్ను చెల్లింపు ఎగవేతలను నివారిస్తుంది. దేశ ప్రజలందరికీ అంగీకారయోగ్యంగా ఉంటుంది. వస్తువులు, సేవలపై మీరు 24 నుంచి 26 శాతం పన్ను వసూలు చేయదలుచుకుంటే అసలు జీఎస్టీ బిల్లు తీసుకురావడమెందుకు?...." "అంతిమంగా ఒక పన్ను బిల్లులో పన్నురేటు ఎంత అనేది స్పష్టంగా పేర్కొనాలి. 70 శాతానికి పైగా వస్తువులు, సేవలకు వర్తించే జీఎస్టీ రేటు ఎట్టి పరిస్థితులలోను 18 శాతానికి మించకూడదని మా పార్టీ తరపున, నా తరపున గట్టిగా, స్పష్టంగా కోరుతున్నాను. అలాగే తక్కువ జీఎస్టీ రేటు, డీ మెరిట్ రేటు (వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన, ప్రతికూల సామాజిక పరిణామాలకు కారణమయ్యే పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలు మొదలైన వాటి వాడకాన్ని నిరుత్సాహపరిచేందుకు సదరు సరుకులపై ప్రభుత్వం విధించే ప్రత్యేక పన్ను రేటు)ను ఆ 18 శాతం ప్రామాణిక రేటు ప్రాతిపదికన నిర్ణయించాలి".

## విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే%-% పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆఎంపిక మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.

## కోయల జీవన గళం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఏ భాషలో పాట పాడినా... మనకు వినిపించే వారి తొలి మాట 'రేలా'. ఆదివాసీలలో ఒక తెగ అయిన కోయ గిరిజనుల సంప్రదాయ పాటలను రేల పాటలు అంటారు. రేల అంటే జలరేలా అని నిగూడార్థం.

### రాజు ప్రాణం నిలిపిన కోయ వైద్యం చాకిరీలన్నీ మావే.. అయినా సొంత ఇల్లే ఉండదు

రేల పాట ఏవిధంగా పుట్టుకొచ్చిందంటే... పూర్వం ఒకానొక ప్రాంతానికి రాజుగా 'నాగేంద్రుడు' ఉండేవాడు. అతని వీపు మీద రాచపుండు (క్యాన్సర్ పుండు) పుట్టింది. రాజు గొప్ప గొప్ప వైద్యులను పిలిపించుకొని వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఈ బాధ నుండి విముక్తి చేసేవారి కోసం దేశం అంతటా గాలించి, వైద్యులను తీసుకురావాలని భటులను రాజు ఆదేశించారు. వారు కోయజాతులు ఉన్న దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లారు. కోయలను కలిసి తాము వచ్చిన విషయం తెలిపారు. ఆ పుండుకు మందు మాకు తెలుసునని కోయలు చెప్పారు. దయచేసి తమ రాజుగారి తీవ్రమైన పుండు బాధనుండి విముక్తుడిని చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు భటులు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోయ జాతుల వారి సహజ గుణం. సుగుణం కూడా.

### న్యాయవాద విద్య... భవిష్యత్తుకు బాట!

### ప్రాణాలు పోసిన రేల జలధార

ఏడు రోజుల్లోనే ఆ రాచపుండు బాధ నుండి సంపూర్ణమైన విముక్తిని పొందాడు రాజు తనను బాధనుండి విముక్తున్ని చేసినందుకు బహుమతిగా "నా రాజ్యంలో సగం భాగం తీసుకోవాలని కోరగా.. వారు రాజ్యాలు, భూములు, ధనధాన్యాలు ఏవీ వద్దని రాజ సన్నిధిలో ఉన్న సంగీత మేళవాయిద్యాలు, సన్నాయిలు ఇస్తే చాలని అడిగి తీసుకెళ్లారు. ఆ రాజ్యం నుండి తమ ప్రాంతములకు కోయవారు పయనమయ్యారు. మార్గమధ్యలో వారికి బాగా దాహం వేసింది. ఇక నీరు లేకపోతే బ్రతకలేని పరిస్థితికి వస్తారు. అందరిలో ఒక పెద్దాయన కంటికి ఒక నీటి జల కనిపించింది. తన దాహాన్ని తీర్చుకొని వెంటనే ఆకుదొప్పలలో నీరు తీసుకొని కోయల దగ్గరకు వెళ్ళి కొంచెం కొంచెం దాహాన్ని తీరుస్తాడు. అక్కడి నుండి నెమ్మదిగా అందరూ ఆ నీటి జల



(ధార) కాడికి చేరుకొని పూర్తిగా దాహాన్ని తీర్చుకొని సేదతీరుతారు.

### పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించాలి!

### రేలా రేరేల రేలా రేలా..

ఈరోజు మనమందరం బతకగలిగామంటే ఈ జలనీరే కారణం. ఈ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది చూద్దామని ఒకరివెంట ఒకరు నీటి జలను వెతుక్కుంటూ.. పై ప్రాంతానికి పయనించారు. అక్కడ ఒక 'రేల' వృక్షం కనబడింది. దాని వేర్ల క్రింది నుండి 'జల' ప్రవహించడం గమనించారు. మనందరికీ పునర్జన్మనిచ్చింది ఈ రేలచెట్టు అని గుర్తించారు. రేల చెట్టు క్రింది నుండి వచ్చిన నీటి జల ఇదేనని ఆనందంతో "రేలా రేరేల రేలా రేలా..... జల రేల" అని పాట పాడుతూ తమ ప్రాంతానికి చేరుకుంటారు కోయవారు. అందుకే కోయవారికి పునర్జన్మనిచ్చి తమ జీవితాలకు వెన్నెల కాంతులు ప్రసాదించిన రేలచెట్టును, దాని నుండి వచ్చిన నీటి జలను పొగుడుతూ, నాట్యం చేస్తూ రేల పాట పాడుతుంటారు. ఇప్పటికీ రేల చెట్టు వున్నచోట నీటిజల ఉండటం శాస్త్రీయత కూడా. అందుకే ఈ పాట కోయవారి సంప్రదాయ జాతి గీతంగా మారింది. ఈ రేల గీతం నేటి వరకు అందరి నోటా జానపదంగా వినిపిస్తుంటుంది.

## ఆధారాల్లేని అవినీతి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన 665 పేజీల నివేదికలో ఎక్కడా ఫలానా వాళ్లు ఇంత లంచం ఇవ్వడం వల్ల ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని గాని, ఇంత డబ్బు చేతులు మారడం వల్ల ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని గాని, కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడి



ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని గాని ప్రస్తావించలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో బ్యారేజీల నిర్మాణ స్థలం మారిందని, ప్రాజెక్టు మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, ఫలితంగా మేడిగడ్డలో పిల్లర్ కుంగిందని, మరో రెండు బ్యారేజీల్లో సీపేజీలు వచ్చాయని తెలిపింది. అంతేతప్ప అవినీతికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా చేయలేదు. దీంతో కాళేశ్వరంలో లేని అవినీతిని చూపించాలనుకున్న కాంగ్రెస్ పని కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు అయింది. దీంతో కనీసం సీబీఐ అయినా ఆ లేని ఈకలు దొరకపట్టుద్దేమో అన్న ఆశతో రేవంత్‌రెడ్డి ఏకంగా తాను ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికను పక్కనపెట్టి మరీ సీబీఐకి దర్యాప్తును అప్పగించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పడిందే కాళేశ్వరంలోని అవినీతి ఆరోపణల మీద. అలాంటి విచారణ కమిషన్ తన సుదీర్ఘ నివేదికలో ఎక్కడా అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోవడం ఇక్కడ ప్రధానమైన విషయం. వాస్తవానికి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు కాంగ్రెస్ నేతలంతా 'నివేదిక సారాంశం' అంటూ.. కేసీఆర్ అవినీతికి ఆధారాలు దొరికాయని, లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు కమిషన్ తేల్చిందని నానా హంగామా చేశారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. తీరా కమిషన్ నివేదిక వారి చేతికి వచ్చేసరికి అసలు విషయం తెలిసి ఉంటుంది. అందుకే నివేదికపై అసెంబ్లీలో అర్ధరాత్రి చర్చ చేపట్టారు. సీబీఐ దర్యాప్తు పేరుతో కమిషన్ నివేదికను చెత్తబుట్టలో పడేశారు. నివేదికలో అవినీతికి ఆధారాలు ఎక్కడ చూపించారని బీఆర్ఎస్ అడుగుతుందన్న భయంతో మరుసటి రోజే అసెంబ్లీని నిరవధిక వాయిదా వేశారు. నీటిపారుదలరంగ నిపుణుడు వి.ప్రకాష్ ఇటీవల 'తెలంగాణ టుడే'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. కమిషన్ ఎదుట విచారణకు తాను కూడా హాజరయ్యానని, కానీ తన అభిప్రాయాలను నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని, ప్రాజెక్టులో లోపాలను వెతికే క్రమంలో విచారణ కమిషన్ కాళేశ్వరం అసలు లక్ష్యాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పక్షపాత వైఖరితో వ్యవహరించి నివేదికను రూపొందించినట్టు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్‌ను నియమించలేదు. ఎలాగైనా, ఎక్కడో ఒక దగ్గర కాళేశ్వరంలో అవినీతి మూలాలు దొరకవచ్చేమో అన్న ఆశతో నియమించింది. 15 సార్లు దాని కాల పరిమితిని పొడిగించింది. అయినా కమిషన్ ఎక్కడా అవినీతి జరిగినట్టు ఆధారాలను పట్టుకోలేకపోయింది. లేని అవినీతిని జరిగిందని కుట్ర రాజకీయాలతో ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి కచ్చితంగా క్షమాపణ చెప్పాలి. కాదు.. అవినీతి జరిగినట్లు విచారణ కమిషన్ తేల్చిందని కాంగ్రెస్ నేతలు ఇంకా వాదిస్తే కమిషన్ నివేదికలో ఏ పేజీలో, ఏ పేరాలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని కమిషన్ పేర్కొందో చూపించాలి.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

బుధవారం- 17 - సెప్టెంబర్- 2025

## గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే



రణస్థలం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించి నట్లే నని ఎచ్చర్ల ఎం ఎల్ ఏ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్), విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు లు అన్నారు. లిగోమాత విగ్రహావిష్కరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్, ఎంపీ కలిశెట్టిఅప్పలనాయుడు లు పాల్గొన్నారు. జి సిగడాం మండలం వాంగ్రంగి పంచాయతీ లో ఆనందాశ్రమ పీఠాధిపతి, ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన గోమాత విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు,పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ, ఎం పి, మాట్లాడుతూ గోమాతకు హిందూ సాంప్రదాయంలో ఉన్న విశిష్టతను వివరించారు.



గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే" నాని అందరూ భావిస్తారన్నారు. గోమాత ఆరాధన ద్వారా ఆధ్యాత్మిక శాంతి, సమృద్ధి కలుగుతుందని పేర్కొన్నారు.గోపూజ ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని అన్నారు.ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనడం మాకు ఎంతో ఆనందం కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక
## తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** కమలాపురం మండలం నందు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన విజిలెన్స్ మరియు వ్యవసాయ శాఖ. మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ కొరకు విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారు మరియు వ్యవసాయ శాఖ వారు బుధవారం రావడం జరిగింది. ఈ పాస్ మిషన్ ద్వారా స్టాక్ రిపోర్టును సేకరించి ఫిజికల్ స్టాక్ ను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డు, ధరల పట్టిక, రిజిస్టర్లను బిల్ బుక్కులను పరిశీలించినారు. ప్రతి ఎరువు వాటి ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని ఎరువు దుకాణదారులను హెచ్చరించారు. ఎరువుల లభ్యతను కూడా స్టాక్ బోటు నందు రాసి ఉంచాలని తెలిపారు.రైతులకు తప్పనిసరిగా బిల్లులను అందజేయాలని, తెలిపారు. ప్రతిరోజు తప్పనిసరిగా రిజిస్టర్ నందు ఓపెనింగ్ బ్యాలెన్స్ మరియు క్లోజింగ్ బ్యాలెన్స్ లను అప్డేట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ జె.మురళీకృష్ణ, ఎఫ్ ఆర్ ఓ ఎస్ కాజా హుస్సేన్న, డిసిడి ఓ , వై.ఓబులేసు, పిసి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు కడుపు కొడుతున్న ఆర్టీసీలో ఏజెన్సీ సంస్థ
### నిరుద్యోగులకు అందని డ్రైవర్,కండక్టర్ పోస్టులు



ఆత్మకూరు/ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కొత్త ఉద్యోగాల ప్రకటనలకు గత ఏడాది నుంచి నిరుద్యోగులను ఊరిస్తువచ్చింది. అయితే ఇటీవల ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో డ్రైవర్ల నియామకాన్ని చేపట్టిన ఆర్టీసీ.తాజాగా కండక్టర్ల పోస్టులను కూడా అదే విధానంలో నియమించుకునేందుకు కసరత్తు చేసింది,ఇందుకు సంబంధించి తాజాగా మార్గదర్శకాలను సైతం ఖరారు చేసింది. ఈ పోస్టులకు రాష్ట్రంలోని నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వయసుతోపాటు పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హత ఉన్న కలిగిన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.అని ఆర్టీసీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు,ఇందుకుగాను గత కొన్ని రోజుల క్రితం కండక్టర్ పోస్టులను ఏజెంట్స్ కి ఇవ్వడం వలన డబ్బులు,పలుకుబడి,రాజకీయ పైరోలు చేసిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు, గత 12 సంవత్సరాల నుండి నిరుద్యోగులుగా ఉద్యోగాలు రాక పెద్ద పెద్ద చదువులు చదివి వివిధ రకాల పనులు చేస్తున్నారు కాగా ఈ కండక్టర్ పోస్టులలో నిరుద్యోగులకు రాత పరీక్షలు నిర్వహించి ఉత్తర్నులై అర్హులైన నిరుద్యోగులకు యుద్ధ ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని వరంగల్ ఎంపీ కంటెస్టెంట్ బొచ్చు రాజు స్వేరో స్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి కండక్టర్ పోస్టుల్లో ఏజెన్సీ కి కాంట్రాక్టు ఇవ్వద్దని వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కండక్టర్? పోస్టులను ఔట్?సోర్సింగ్ విధానంలో భర్తీ లో రిజర్వేషన్ పరంగా ఉద్యోగాలు ఇవ్వాలని అలాగే స్త్రీలు పురుషులు ఎంతమందిని నియమిస్తారనేది తెలియజేయాలని,డిమాండ్ చేశారు ఆర్టీసీ యాజమాన్యం కొద్ది నెలల క్రితమే నోటిఫికేషన్?ను జారీ చేసిన వరంగల్?, కరీంనగర్?, ఖమ్మం రీజియన్లలో అన్ని డిపోల్లో ఔట్?సోర్సింగ్ విధానంలో కండక్టర్, డ్రైవర్?ల పోస్టుల భర్తీ కోసం చర్యలు చేపట్టింది. ఎంపికైన వారికి రూ.18,000 జీతం ఉంటుందని ఇప్పటికే అధికారులు తెలిపారు. అయితే దీనిని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా వ్యతిరేస్తుంది, వినతి పత్రం ఇచ్చిన వారిలో కొడపాక సనత్, మంద మనోజ్, సీపతి తిరుపతి, రాజా వేణు తదితరులు పాల్గొన్నారు

## అమరవేణి నర్సాగౌడ్ ను బేషరతుగా విడుదల చేయాలి
### ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు బోన గాని యాదగిరి గౌడ్ డిమాండ్



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** నిజమాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై వీడీసీ జరిపిన దాడిపై స్పందించిన మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ ను బేషరతుగా విడుదల చేయాలని ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు.అమరవేణి నర్సాగౌడ్ ను అక్రమంగా అరెస్టు చేసినందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండలోధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్ లోగల వారి నివాసం పై 1, %వా×% 1, ఎఎస్ఐ లతో కూడిన 10 మంది పోలీస్ బృంద్ధం అర్ధరాత్రి నుండి వేధిస్తూ పోలీస్ స్టేషన్ రావాలని రాత్రి అంత వేదించిన నిర్మల్ టౌన్ సీఐ గారిపై చర్యలు తీసుకోవాలని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీ అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడారు.గౌడ కులస్తులపై దాడులు చేసినవీడీసీ పై చర్యలు తీసుకోకుండా అన్యాయం జరిగిందని సమస్య పై స్పందించి న నాయకులను వేదించడం అమానుషమన్నారు. అర్ధ రాత్రి అంత నిద్రలు లేకుండా చేసి అక్రమ అరెస్టులు చేయడం కరెక్ట్ కాధన్నారు.ఈ అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇంట్లో ఉన్న నర్సాగౌడ్ ను ఒక దేశ ద్రోహి లెక్క ఇంటి చుట్టూ పోలీస్ లను పెట్టి నిర్మల్ పట్టణ సీఐ అరెస్టు చేయడం ఎమర్జెన్సీ కాలాన్ని గుర్తి తెస్తుందని, ఇది అప్రజాస్వామికమన చర్యగాఅభివర్ణించారు.అక్రమంగా అరెస్టు చేసిన నర్సాగౌడ్ ను పోలీస్ లు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని యాదగిరి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతులరమేష్ గౌడ్, నాయకులు బూర సురేందర్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బీమారం మాజీ సర్పంచ్ బూర సారంగపాణి గౌడ్,ఎరుకొండ రమేష్ గౌడ్,నర్సింహా స్వామి,బండి రాజు గౌడ్, దొంతి శ్రావణ్ గౌడ్, ,పంబాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాజుల గోవర్ధన్,కోన శ్రీ కర్, మేదరి సంఘం మండల అధ్యక్షులు మస్నా శంకర్,ఉప్పు విశ్వనాద్, మదనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సవిత కి పులివెందుల కడప జిల్లా కురుబ సంఘం మద్దతు...




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** కురుబల ఆడపడుచు అయిన రాష్ట్ర జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవిత కురుబలకి కురుబ కుల అభివృధికి ఎంతగానో కృషి చేస్తున్నారు. కురుబల ఆరాధ్య దైవం అయిన శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి అక్టోబర్ 5 న తిరుపతి లో విగ్రహ ఆవిష్కరణ చేపడుతున్న సందర్భంలో తట్టుకోలేక కొంతమంది ఆమెపై విషం చిమ్ముతున్నారు కురుబ సంఘం అధ్యక్షులు నాయకులు అని చెప్పుకుని తిరుగుతూ సొంత ప్రయోజనాలు తప్ప కుల అభివృద్ధి కి పని చేయని బ్యాచ్ ఒకటి రాష్ట్ర కమిటీ పేరుతో విగ్రహ ఆవిష్కరణ ని బహిష్కరిస్తున్నాం అని చెప్తూ సవితమ్మ మీద అనుచిత వ్యాఖ్యలు చేయటం హేయమైన విషయం. రాష్ట్ర అధ్యకులు అని చెప్పుకుని తిరుగుతున్న జబ్బల శ్రీనివాసులు సాటి కుల ఆడపడుచు మీద చేసిన వ్యాఖ్యలను పులివెందుల కురుబ సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ఈరోజు కులం పేరు పలుకుతున్న ఇదే వ్యక్తి గతంలో హార్సిలీ హిల్స్ లో జరిగిన మీటింగ్ మీద ఇతర కులాలకు చెందిన వారితో దాడి చేయించిన విషయం అందరికీ ఇంకా గుర్తుంది. కురుబ ఆడపడుచులను గౌరవించలేని వారు నాయకులు ఎలా ఔతారు. మళ్ళీ లాంటి వ్యాఖ్యలు చేస్తే కడప జిల్లా కురుబ సంఘం మొత్తం పెద్ద ఎత్తున కార్యాచరణ చేపట్టి సవితమ్మ కి మద్దతుగా పోరాడతామని జిల్లా కురుబ సంఘం తరపున హెచ్చరిస్తున్నాం. .కురుబల ఆరాధ్య దైవం అయిన శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి అక్టోబర్ 5 న తిరుపతి లో విగ్రహ ఆవిష్కరణ చేపడుతున్న సందర్భంలో తట్టుకోలేక కొంతమంది ఆమెపై విషం చిమ్ముతున్నారు కురుబ సంఘం అధ్యక్షులు నాయకులు అని చెప్పుకుని తిరుగుతూ సొంత ప్రయోజనాలు తప్ప కుల అభివృద్ధి కి పని చేయని బ్యాచ్ ఒకటి రాష్ట్ర కమిటీ పేరుతో విగ్రహ ఆవిష్కరణ ని బహిష్కరిస్తున్నాం అని చెప్తూ సవితమ్మ మీద అనుచిత వ్యాఖ్యలు చేయటం హేయమైన విషయం. రాష్ట్ర అధ్యకులు అని చెప్పుకుని తిరుగుతున్న జబ్బల శ్రీనివాసులు సాటి కుల ఆడపడుచు మీద చేసిన వ్యాఖ్యలను పులివెందుల కురుబ సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ఈరోజు కులం పేరు పలుకుతున్న ఇదే వ్యక్తి గతంలో హార్సిలీ హిల్స్ లో జరిగిన మీటింగ్ మీద ఇతర కులాలకు చెందిన వారితో దాడి చేయించిన విషయం అందరికీ ఇంకా గుర్తుంది.

కురుబ ఆడపడుచులను గౌరవించలేని వారు నాయకులు ఎలా ఔతారు. మళ్ళీ లాంటి వ్యాఖ్యలు చేస్తే కడప జిల్లా కురుబ సంఘం మొత్తం పెద్ద ఎత్తున కార్యాచరణ చేపట్టి సవితమ్మ కి మద్దతుగా పోరాడతామని జిల్లా కురుబ సంఘం తరపున హెచ్చరిస్తున్నాంఅసలు మిమ్మల్ని రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులుగా ఎవరు ఎన్నుకున్నారు? చాలా బాధాకరం మొన్నటి రోజున రాష్ట్ర మంత్రి వర్యులు కురుబ సవిత మ్మ ని సవిత చౌదరి అని, తిరుపతి పట్టణ ములో సవితమ్మ ని అక్టోబర్ 5న జరిగే శ్రీ భక్త కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమం నుండి బహిష్కరిస్తున్నట్లు జబ్బల శ్రీనివాస్ ప్రకటించడం. అసలు మీరు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేనా అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాము. కురుబకులంలో పుట్టి కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు విగ్రహం ఆవిష్కరణకు సపోర్ట్ చేయకుండా కురుబ సామాజిక వర్గ ఆడబిడ్డ సవితమ్మ ను బహిష్కరిస్తావా? గత పది, పదహైదు సంవత్సరములుగా కురుబ సంఘం పేరును అడ్డము పెట్టుకొని రాష్ట్ర కురువ సంఘం కు ఏ ఏ సేవా కార్యక్రమాలు చేశావు ఒకటి చూపించు శ్రీనివాస్. ఈరోజు మన సవితమ్మ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి నెలకొన్న తిరుపతి పట్టణంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నందుకు బహిష్కరిస్తావా. కురుబ కులాన్ని కించపరిచే విధంగా మీరు మాట్లాడుతున్నారు. మంత్రి స వితమ్మ కురుబ కులస్తురాలు కదా! మాజీ మంత్రిసంజీవరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ వారసురాలిగా మన కురు బ సామాజిక వర్గానికే కాకుండా అన్ని సామాజిక వర్గాలకు విశేష సేవలు చేస్తూ రాష్ట్ర యావత్ కురువ సామాజిక వర్గం నుండి ప్రశంసల పొందుతున్నారు జ బ్బల శ్రీనివాస్. ప్రభుత్వము అధికారంలోకి రాగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో మాట్లాడి కనకధాస జయంతిని రాష్ట్ర అధికారిక జయంతిగా జరిపించేనందుకు కృషి చేసింది మన స వితమ్మ క్క కాదా! సవి త పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటుందని కడుపు మంటతో జబ్బల శ్రీనివాస్ మతిభ్రమించి కురుబ సామాజిక వర్గానికి మచ్చ తెచ్చే విధంగా కురుబల ఐక్యతను దిగజార్చే విధంగా ప్రవర్తించడం సరైనది కాదు. జబ్బల శ్రీనివాస్ వైఖరిని యావత్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఉన్న కురుబ సా మాజిక వర్గం కు చెందిన లక్షలాది మంది కులస్తులు తీవ్రంగా కండిస్తున్నారు. నీ రాజకీయ ఉనికి కోసం రోజుకు ఒక రాజకీయ పార్టీ మారుతూ కురుబ కులానికి చెడ్డ పేరు తెస్తూ ఊసరవెల్లిలా రంగుల మారుస్తున్న కురుబల కుల ద్రోహి జబ్బల శ్రీనివాస్ తస్మాత్ జగ్రత్త!

## పెద్దమ్మ తల్లికి బోనం
### కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు





పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** పులివెందుల లోని కచ్చేరి వీధిలో ఉన్నటి వంటి పెద్దమ్మ తల్లి కీ ప్రత్యేకంగా బోనం చేపించి కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యుల మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కడియాల లక్ష్మీనారాయణ ఇంటి వద్ద నుండి అమ్మవారికి బోనాల సమర్పించేందుకు మేల వాయిద్యాల నడుమ సాంప్రదాయ దుస్తులు ధరించి మెరవాణిగా పెద్దమ్మ తల్లి వద్దకు చేరుకున్నారు. ముందుగా పెద్దమ్మ తల్లి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించి పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి పూజలు నిర్వహించడం అమ్మవారి ఆశీస్సులుగా పొందడం జరుగుతుందని, మా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల సమర్పించాలని సంకల్పంతో ఈ పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ పెద్దమ్మ తల్లి దీవెన ప్రతి ఒక్కరికి కలగాలని కోరుకోవడం జరుగుతుందని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లి మురళి, బలిజంగా ప్రెసిడెంట్ గూడూరు ప్రసాద్, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వెంకటసుబ్బయ్య, సోపాల వీర, కడియాల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణ మనందరి బాధ్యత
### ఘనంగా ఓజోన్ పొర దినోత్సవం.




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** పులివెందులలో ఓజోన్ పొర దినోత్సవ సందర్భంగా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ను పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాల, ఇస్లాంపురం, పులివెందుల, వైఎస్ఆర్ కడపజిల్లా పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విద్యార్థుల్లో పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పి.సనావుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకంగా "3" ఆకారంలో ప్రదర్శన నిర్వహించి, ఓజోన్ పొర ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. ప్రదర్శనలో విద్యార్థులు పోస్టర్లు, నినాదాలు, నాటికలు, శాస్త్రీయ నమూనాలు ద్వారా ఓజోన్ పొర క్షీణత వల్ల కలిగే దుష్ప్రభావాలు, దాని రక్షణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పి.సనావుల్లా మాట్లాడుతూ, "ఓజోన్ పొర భూమిని కిరణజన్య హానికర ప్రభావాల నుండి కాపాడుతుంది. ప్రతి విద్యార్థి చెట్టు నాటడం, పర్యావరణహిత ఉత్పత్తులను వినియోగించడం, కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా ఓజోన్ పొర రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. చివరి లో విద్యార్థులు సృజనాత్మకతను, ప్రదర్శనలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూనస్, షాహీన్, అబ్దుల్ లతీఫ్, లలిత, రహమతున్నిసా, యస్మిన్ ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రధానం



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** పులివెందుల పట్టణానికి చెందిన దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని రాజస్థాన్ స్టేట్ లోని జైపూర్ జిఐటి వేదిక లో ఈ అవార్డును ఆయన అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ డిప్యూటీ సీఎం డాక్టర్ ప్రేమ్ చంద్ , రాజస్థాన్ ఎమ్మెల్యే చాగన్ సింగ్, రాజ్ పురోహిత్ , ఎమ్మెల్యే రామ్ సహాయ్ వర్మ , జైపూర్ మేయర్ , సమాచార శాఖ డైరెక్టర్ పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్అఫ్ హానర్ గా డాక్టర్ కోలా ప్రసాదును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొంత మందికి ప్రముఖులకు కోలా ప్రసాద్ కూడా అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కోలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రముఖులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేను చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి పెద్దలు ఈ అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ఇలాంటి అవార్డులు మరెన్నో పొందుతానని ఆయన అన్నారు.

## విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు
### మూడు సంవత్సరాలైనా పూర్తికాని మరుగుదొడ్లు విద్యార్థులకు తప్పని తిప్పలు



తొండూరు **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. దీనికి నిదర్శనం మండల పరిధిలోని ఇనగలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 2022 సంవత్సరంలో ప్రభుత్వం నాడు నేడు కింద పనులు ప్రారంభించార్ను అట్టి పనులను సంబంధిత అధికారులు గుత్తేదారు ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ కనీసం మూడు సంవత్సరాలు అయినా మరుగు దొడ్డి భవనం పూర్తి కాలేదు. సగం వరకు పనులు చేసి నిర్మాణ దశలోనే వదిలివేశారు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. నిధులు ఉన్నప్పటికీ పూర్తి చేయడంలో సంబంధిత అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు అవస్థలు పడుతున్నార్ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరుగుదోడ్లను పూర్తి చేయాలని విద్యార్థిని,విద్యార్థులు కోరుతున్నార్ను

## భాగవత సప్తాహం మోక్షానికి సోపానం.
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



సింహాద్రిపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రశాంతి నిలయాలని ,భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా ,ఎల్లనూరు మండలం ,జంగంపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు జరుగుచున్న భాగవత సప్తాహం కార్యక్రమంలో మంగళవారం తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు ప్రశాంతిని కలిగిస్తాయని అన్నారు. పురాణ ఇతిహాసాలైన రామాయణం ,మహాభారతం ,మహా భాగవతం భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని, సమాజానికి నిత్య దిక్సూచికలని తులసి రెడ్డి అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణం చెబుతుంది. ధర్మార్థ కామ మోక్షాలను బోధించే ధర్మశాస్త్రమే మహాభారతం. శ్రీమన్నారాయణ ని దశావతారాల గాదా వైభవ వర్ణనే మహాభాగవతం. ఇది ఒక అమృత భాండాగారం. ప్రహ్లాదుడు, ధృవుడు ,ముచికుందుడు ,అంబరీష్యుడు, కుచేలుడు తదితర భాగవతోత్తముల గాధల ద్వారా జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు. సమాజ హితం కోసం కృషి చేస్తూ నిరంతరం ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను కళాకారులుగా గుర్తించి వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ భాగవత భక్త సమాజ మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవతులు రామకంచి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కులాయప్ప నాయుడు ,నరేంద్ర నాయుడు ,రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,మనోహర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, ప్రసాద్ నాయుడు ,వెంకట్ నాయుడు ,సుధాకర్ నాయుడు, అర్చకులు పవన్ కుమార్ శర్మ ,శ్రీనివాసులు నాయుడు, ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,చినకోట్ల నాగరాజు , ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలోలిపొలం పిలుస్తోంది కార్యక్రమం




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** పులివెందుల మండలం పులివెందల సంబంధించిన వెంకటాపురానికి సంబంధించి మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేరుశనగ పొలంలో పోషక లోపాలలో ఐరన్ లోపాన్ని గుర్తించడం జరిగింది వాటికీ జీవామృతం పిచకారి చేయమని తెలియజే యడం జరిగింది. అదేవిధంగా ఆ పొలం లో పర్మినెంట్ జీవామృతం పిట్ విజిట్ చేసి ఫిల్టర్ అయినా జీవామృతాన్ని ఏ విధంగా నీటి ద్వారా పొలానికి అందించండము అన్నది చూసి విజిట్ చేయడం జరిగింది .ఈ విధంగా పిట్ కట్టుకోవడం వలన ఎక్కువ మోతాదులో కావలసిన అంత పోలానికి ఒకేసారి అందించవచ్చని తెలియజేయడం జరిగింది . మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రతి ఒక్క రైతు చెపించుకోవాలని వాటిలో ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలతో సబ్సిడీలతో వచ్చే పనిముట్లకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయవలెనని రైతు సేవ కేంద్రం సిబ్బంది కి తెలియజేయడం జరిగింది. టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువులు ట్రైకో డేర్మావిరిడీ సబ్సిడీ పైన ఆఫీస్ వద్ద ఉన్నవి కావాల్సిన రైతులకు తీసుకోవచ్చు అని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, బిటీఎం రాజారెడ్డిగారు, వి ఏ ఏ , వి హెచ్ ఏ, సి డి ఐ సుభాని బి, ఐ సి ఆర్ పి , ముని లక్ష్మి,జయలత, లక్ష్మి దేవి, పాల్గొన్నారు

## లక్ష సంతకాలను ఓటర్ల వివరాలతోపాటు సేకరించాలి.....
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి




కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ సమన్వయకర్తలతోనూ జిల్లా కార్యవర్గంతోనూ సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతం అగుటకు తగు సూచనలు సలహాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలో ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు. అనంతరం కడప నగరంలో 27వ డివిజన్ ఇన్చార్జి షామీర్ హుస్సేన్ అభ్యర్థన మేరకు గౌస్ నగర్ లో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని లాంచనముగా ప్రారంభించారు. అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమానికి చాలా మంచి స్పందన ప్రజల నుంచి రావడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనరల్ సెక్రెటరీ గౌస్ పీర్ కమలాపురం, పులివెందుల, ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్చార్జ్ లు మీగడ అశోక్ కుమార్ రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాషా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ మరియు నగరంలోని ఇతర డివిజన్ ఇన్చార్జులు , దినకర్, జహూర్ అహ్మద్, ముబారక్, యూసుఫ్, అంజన్ కుమార్, దాసరి శ్రీనివాసులు, పాలెం హరిప్రసాద్, అబ్దుల్ రౌఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా వైద్య ఆరోగ్య శాఖ

# మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు వేడుకలు



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా విశేష సేవలు అందిస్తున్న సత్యకుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో నిర్వహించుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం కడప నగరంలోని బీజేపీ కార్యాలయంలో బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత భారీ కేక్ కట్‌చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జంగిటి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ ముఖ్యంగా రాజకీయాలోకి రావాలని దార్శనికతతో ముందుకు సాగుతున్న సత్యకుమార్ తీరు ప్రశంసనీయమన్నారు. తనకు అప్పగించిన వైద్య ఆరోగ్యశాఖలో ఎలాంటి అవినీతి లేకుండాఅన్ని వైద్యాలయాలు, ఆరోగ్య విద్యాలయాల్లో సమిష్టిగా పనిచేసేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రేపు దేశ ప్రధాని నరేంద్రమోదీ, నేడు మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు రావడం యాదృచ్ఛికమే అయినా ఇరువురు కూడా రాజకీయాల్లో తమ ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సత్యకుమార్ ఆయురారోగ్యాలతో, ఐష్టశ్వర్యాలతో వర్ధిల్లాలని, ఉన్నత పదవులు అలంకరించి తన సేవలనుమరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ గత పదేళ్లుగా సత్యకుమార్ జన్మదిన వేడుకలతోపాటు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ఆయన పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నామన్నారు. ఆయనపై దేవదేవుని ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బిజెపి నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రేకుల షెడ్లలో నడుపుతున్నటువంటి

# ప్రైవేట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి.....

ఏఐఎఫ్డిఎస్, ఎస్ వై ఎఫ్, ఎన్ ఎన్ ఎస్ ఎఫ్, విద్యార్థి యువజన సంఘాల డిమాండ్....



కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 16: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్స్ రేకుల షెడ్లలో నడుపుతున్నారని ఏడి రాజశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్, ఎస్వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల రమణయ్య, ఎన్ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు పిల్లల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల ఫీజులు వసూలు తీసుకొని ఐఐటి ఒలంపిక్ అని పిల్లల తల్లితండ్రులను మోసం చేసి నర్సరీకి 10000 ల నుంచి 15 వేల రూపాయలు దాకా వసూలు చేస్తున్నారు బుక్స్ యూనిఫామ్స్ అన్ని అమ్ముకుంటూ ఫీజు కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వమని బెదిరిస్తూ రేకుల షెడ్లలో విద్య చెప్పడం చాలా అన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ లలో డోర్లు గాని కిటికీలు కానీ ఇటువంటివి ఏమీ లేకుండా ఉన్నాయని చెప్పి వర్షం వస్తే ఎప్పుడు ఏ రేకులు ఊడి ఎప్పుడు ఏ పిల్లని తల మీద పడతాదో కూడా తెలియదు. రాబోయేది వర్షాకాలం ఇటువంటి స్కూల్ పై చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉదాహరణకు గాలివీడులోని అద్వేత గురుకులం చూస్తే స్కూల్ ఆ రెస్టారెంట్ అనే విషయం ఇప్పటివరకు ఎవరికీ అర్థం కావడం లేదు ఇటువంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం మైనార్టీ, క్రిస్టియన్లకు

# ఇచ్చిన హామీలను పూర్తిచేయాలని

వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధికారిక ప్రతినిధి షేక్ గౌస్ బాష (చాక్లెట్) డిమాండ్...



కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 16: కూటమి ప్రభుత్వం మైనార్టీ క్రిస్టియన్ హామీలను పూర్తిచేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా చాక్లెట్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని రాష్ట్ర మైనారిటీ సెల్ అధికారిక ప్రతినిధి కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో గౌస్ బాషా (చాక్లెట్) మాట్లాడుతూ 2024 లో కుటమి ప్రభుత్వం ఇచిన మైనారిటీ హామీలని పూర్తి చేయాలని సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం చేయాల్సిన ముస్లిం మైనారిటీల సంక్షేమాలు..ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్ళకే పెన్షన్, మైనారిటీలకు ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరిస్తాన్లకు స్థలాలు కేటాయింపు. విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మాణం. నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.100 కోట్లు కేటాయింపు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. ఇమామ్, మౌజన్లకు ప్రతినెలా రూ.10 వేలు మరియు రూ.5 వేలు గౌరవ వేతనం.అర్హత ఉన్న ఇమామ్లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించుట. మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లింకు రూ. 1 లక్ష సాయం. క్రిష్టియన్ల చేయవలసిన సంక్షేమాలు. క్రిష్టియన్ మిషనరీస్ ప్రాపర్టీస్ డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు.చర్చిల నిర్మాణం, పునరుద్ధరణకు ఆర్థిక సాయం.స్మశాన వాటికలకు స్థల కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి స్టేట్ మైనార్టీ వింగ్ జనరల్ సెక్రెటరీ అలీ అక్బర్, 35 డివిజన్ కార్పొరేటర్ షంషీర్ భాష పాల్గొన్నారు

## కడప వైద్యశాఖ డి సి హెచ్

# ఎస్ హిమ దేవి ని సస్పెండ్ చేయాలి....

ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ సంస్థ ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ జగన్ రాథోడ్ డిమాండ్....



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** కడప వైద్య శాఖ డిసిహెచ్ఎస్ హిమ దేవి ని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ సంస్థ (ఏఐబిఎస్ఎస్) జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో రమావత్ జగన్ రాథోడ్ మాట్లాడుతూ కడప జిల్లా వైద్య శాఖ లో డిసిహెచ్ఎస్ డా. హిమా దేవి పనిచేస్తు, ప్రైవేట్ వెహికల్ పెట్టుకొని దానికి డ్రైవర్ గా ప్రభుత్వ ఉద్యోగిని వినియోగించుకుంటున్నారు ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం తక్షణమే ఆమె ను సస్పెండ్ చేయాలని జగన్ రాథోడ్ డిమాడ్ చేశారు. మూడు సంవత్సరాలుగా కడప డిసిహెచ్ఎస్ డా. హిమాదేవి ప్రొద్దుటూరు లో ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో పని చేస్తున్న షాజహాన్ అను డ్యూటీ అటెండర్ ను ఎటువంటి ఉత్తర్వులు లేకుండా డిసిహెచ్ఎస్ హిమాదేవి వాహనానికి డ్రైవర్గా వాడుకుంటున్నారన్నారు. పొద్దుటూరు హాస్పిటల్ నందు జీతం తీసుకుంటు కడప డిసిహెచ్ఎస్ కు ప్రయివేట్ వెహికల్ కు డ్రైవర్ గా ఉండడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. జీతం ఒకచోట పని ఒకచోట నిర్వహిస్తున్నారాని అన్నారు. డ్రైవర్ కి ఏమన్నా జరిగిందో దానికి బాధ్యత ఎవరు వహిస్తారో డిసిహెచ్ఎస్ చెప్పాలన్నారు. వెహికల్ కు రెన్యువల్ చేయకుండానే బిల్లులు చేసుకుంటూ ప్రభుత్వన్ని మోసం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే డిసిహెచ్ఎస్ హిమ దేవిని వెంటనే సస్పెండ్ చేయాలని జగన్ రాథోడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అభిషేక్, మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు రద్దు చేసి తిరిగి నిర్వహించాలి



కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 16: రాజ్యాంగం విరుద్ధంగా రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ కడప జిల్లా మాజీ కార్యదర్శి చెప్పలి రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న తిరుపతిలో నిర్వహించబడిన ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఎన్నికలు రాజ్యాంగ నిబంధనలకు సంఘ నియమావళికి వ్యతిరేకంగా జరిగిందని కావున ఆ ఎన్నికలను రద్దు చేయాలని తెలిపారు. రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిన ఎన్నికలు ప్రస్తుతం జరిగిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఎన్నికలు పూర్తిగా సంఘ రాజ్యాంగం, సమాజాల నమోదు చట్టం %-% 1860, ఆంధ్రప్రదేశ్ సమాజాల నమోదు నియమావళిను ఉల్లంఘిస్తూ నిర్వహించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత, సమాన హక్కుల వంటి ప్రాథమిక సూత్రాలు గాలికొదిలేశారు.

### ఎన్నికలలో చట్ట విరుద్ధతలు

ఎన్నికల అధికారుల నియామకం %-% సంఘ రాజ్యాంగం ప్రకారం నిష్పాక్షిక అధికారులను నియమించాలి. కానీ తమకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే అధికారులుగా పెట్టడం జరిగింది. ఇది సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన.సభ్యత్వం కల్పనలో లోపాలు అర్హులైన లెక్చరర్లందరికీ సభ్యత్వం ఇవ్వకుండా, తమకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే చేర్చారు. ఇది సమానత్వ హక్కు (భారత రాజ్యాంగంలోని 14వ అధికరణం) మరియు సమాజాల నమోదు చట్టంలోని నియమావళికి విరుద్ధం.జిల్లా కమిటీలు పూర్తి కాకుండానే రాష్ట్ర ఎన్నికలు సంఘ రాజ్యాంగం ప్రకారం మొదట 26 జిల్లాలలో కమిటీలు ఎన్నికై, ఆ తర్వాతే రాష్ట్రస్థాయి ఎన్నికలు జరగాలి. కానీ 8 జిల్లాల్లో ఎన్నికలు జరగకపోగా, 3 జిల్లాల్లో ఉపాధ్యాయులు బహిష్కరించారు. ఇది సంఘ నియమావళిని పూర్తిగా ఉల్లంఘించడం.

### ఎన్నికల స్థలంపై అభ్యంతరం

రాష్ట్ర రాజధానిలో జరగవలసిన ఎన్నికలను తిరుపతిలో జరపడం సంఘ నియమావళి నిబంధనలకు విరుద్ధం. ఇది కొందరికి అనుకూలంగా వనరులు వినియోగించుకోవడమే తప్ప, సమాన అవకాశాలను నిరాకరించడం. చట్టపరమైన సవాళ్లు ఈ ఎన్నికలు సమాజాల నమోదు చట్టం %-% 1860 (12, 13వ విభాగాలు) ప్రకారం చెల్లవు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని నిబంధనలను కూడా ఉల్లంఘించారు. ఇలాంటి ఎన్నికలు న్యాయస్థానంలో సవాలు చేయదగినవి. వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడం ఇంకా ఒక ముఖ్య అంశం ఏమిటంటే, నిన్న తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్నికలలో ఎన్నికైన ప్రతినిధులను పరిశీలిస్తే, వెనుకబడిన సామాజిక వర్గాలకు మరియు బలహీన వర్గాలకు ఎటువంటి ప్రాతినిధ్యం కల్పించబడలేదని స్పష్టమవుతుంది. ఇది సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది.అధ్యాపకుల నిరసన రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక సభ్యులు, మేధావి వర్గానికి చెందిన అధ్యాపకులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. నాయకత్వం తమ వ్యక్తిగత పదవులు, స్వలాభం కోసం మాత్రమే ఈ ఎన్నికలను వాడుకుంటోంది. అసోసియేషన్ అసలు ఉద్దేశ్యం అయిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం, ముఖ్యంగా సాధారణ పరిపాలన శాఖ ( జి ఏ డి ) చట్ట శాఖ తక్షణమే జోక్యం చేసుకొని చట్టబద్ధత లేని ఈ ఎన్నికలను వెంటనే రద్దు చేయాలి.సమాజాల నమోదు చట్టం సంఘ నియమావళి ప్రకారం తిరిగి పారదర్శక ఎన్నికలు నిర్వహించాలి. సంఘం అసలు లక్ష్యం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పక్కదారి పడకుండా ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండేలా చూడాలన్నారు.

# కూటమి ప్రభుత్వం మహిళల రక్షణ పై శ్రద్ధ పెట్టండి....

వైఎస్ఆర్సిపి మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** కూటమి ప్రభుత్వం మహిళల రక్షణ పై శ్రద్ధ పెట్టంటాలని వైఎస్ఆర్సిపి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము నాయకులు జగనన్న మీద అవాకులు చవాకులు మాట్లాడడం తప్ప చేసేది ఏమీ లేదని విమర్శించారు. హెూం మంత్రి అనిత కేవలం జగన్ విమర్శించేందుకు మాత్రమే మీడియా ముందుకు వస్తున్నారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పారు.ఇంచార్జి మంత్రి సవితమ్మ మెడికల్ కాలేజీ లను కట్టినవి చూపకుండా కట్టలేదని చూపడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు నిర్వహించే దమ్ము లేక ప్రజా శ్రేయస్సు కోసం నిర్మించిన వాటిని ప్రైవేట్ పరం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా శ్రేయస్ కు కూటమి ప్రభుత్వం, నాయకులు పాటుపడాలని హితవు పలికారు.

# రెండవ రోజు జిల్లా కలెక్టర్ల సమావేశం.





పుట్టపర్తి **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** ఏపీ సచివాలయంలో మంగళవారం ఉదయం ప్రారంభమైన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల సమావేశం. నాలుగవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండవ రోజు పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ ఉదయం మొదటి సెషన్ లో స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ, ఐటీ, ఆదాయార్జన శాఖలపై సమీక్షించనున్న ముఖ్యమంత్రి. స్వచ్ఛాంధ్రలో భాగంగా.. పారిశుద్ధ్యం, ప్రజా అవగాహన వంటి అంశాలపై సమీక్ష. అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, పురపాలక మరియు పట్టణ అభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి మరియు అటవీశాఖల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మధ్యాహ్నం రెండవ సెషన్ లో భోజన విరామం అనంతరం లా అండ్ ఆర్డర్ పై డీజీపీ, జిల్లా ఎస్పీలతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి

## ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా

# పరిషత్ చైర్ పర్సన్ పర్యటన/కార్యక్రమ వివరాలు





అనంతపురంకదిలించే వార్త/ సెప్టెంబర్ 16: స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ప్రక్కన జిల్లా ప్రజా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన స్వర్గీయ సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా పూజా కార్యక్రమము నిర్వహించి, విగ్రహ ఆవిష్కరణ మరియు శిలాఫలక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, మహిళల సకల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత, బాలికల విద్య కోసం వారి భర్తతో కలిసి ఉద్యమించిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి స్వర్గీయ సావిత్రిబాయి పూలే . అలాంటి వారి విగ్రహము మన జిల్లా ప్రజా పరిషత్ ఆవరణలో జిల్లాలోనే మొదటగా ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉభయ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, శాసన మండలి సభ్యురాలు శ్రీమతి మంగమ్మ , అనంతపురము పార్లమెంట్ సభ్యులు, ఉభయ జిల్లాల జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణ అధికారి ఉప ముఖ్యకార్యనిర్వాహణ అధికారి పంచాయితీ రాజ్ యస్.ఇ. ఇ.ఇ. సంబందిత డి.ఇ. మరియు ఏ.ఇ. మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దసరా మహెూత్సవాలకు తరలి రండి

# అమ్మవారి ఆశీస్సులు పొందండి

ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నడిబొడ్డున కొలువైవున్న గ్రామదేవత అయినటువంటి శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని దసరా మహెూత్సవాలకు తరలి వచ్చి అంకాలమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ పులివెందుల నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రతి సంవత్సరం లాగే యధావిధిగా సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో దేవి శరన్న వరాత్రులను, ప్రతిరోజు ఒక్కొక్క అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చేందుకు ఆలయ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అమ్మవారి సేవలో పూజ ఉభయదారులుగా చెర దలచిన వారు ఆలయం వద్ద అర్చకులు సురేష్ బాబు ఫోన్ నెంబర్ 9032732608 గాని చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ఫోన్ నెంబర్ 9441684279 గాని సంప్రదించవలెనని తెలియజేస్తూ, విజయదశమి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని, చైర్మన్ ప్రసాద్, ఎండోమెంట్ కార్య నిర్వహణ అధికారి రమణ, కమిటీ సభ్యులు నాగభూషణ్ శెట్టి, రాముడు, బోనాల అంజలి, రాజా, సుజాత వరలక్ష్మి సుశీల తదితరులు పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ యాత్రదానం పోస్టర్ ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** టిజియస్ ఆర్టీసీ సంస్థ అందిస్తున్న యాత్రదానం బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డిపో మేనేజర్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్టీసి సంస్థ ద్వారా ప్రారంభించిన యాత్రదానం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే రేవూరి ఆవిష్కరించారు. దేశంలో ఏ రవాణా సంస్థ ఇలాంటి కార్యాక్రమం చేపట్టలేదని తెలంగాణా రాష్ట్రా రోడ్డు రవాణా సంస్థ ఆద్వర్యంలో యాత్రదానం కార్యక్రమాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. నిరాశ్రయాలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను వివిధ దైవ దర్శనాలకు, విహారా యాత్రలకు, పండుగలకు, వైజ్ఞానిక యాత్రలకు, పుణ్యక్షేత్రాలకు తీసుకు వెళ్ళడం ముఖ్య ఉద్దేశమన్నారు. దాతల విరాళం ద్వారా ఆర్టీసీ యాత్రదానం సౌకర్యం కల్పించి వచ్చిన విరాళంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలోని పుణ్యక్షేతాలకు, పర్యాటక ప్రాంతాలకు వైజ్ఞానిక యాత్రలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ మహిళల అభివృద్ధికై

# అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

మహిళల ఆర్థిక అభివృద్ధి కై ఏర్పాటు చేసినదే పరకాల ఇందిరా మహిళా డైరీ.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం.







పరకాల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** నిజాయితీ, నిబద్ధత, పెట్టుబడి ద్వారా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తి దారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నామని మంగళ వారం పరకాల పట్టణం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఇందిరా మహిళా డైరీ దామెర, ఆత్మకూరు, నడికూడ, పరకాల మండలాల గ్రామ స్థాయి, ప్రాదేశిక స్థాయి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలకు అవగాహన, సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాల ఉత్పత్తి డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి, పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలో మీకు ఈ పాల డైరీ పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు ఈ డైరీని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బల పడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకో వాలన్నారు. ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమాజానికి ఆరోగ్యపరమైన జీవితాన్ని అందించడమే పరకాల ఇందిరా మహిళా డైరీ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కళా ఉత్సవ్





పరకాల / నడికూడ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికుడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఘనంగా కళా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వేషాధారణలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, కళలను బయటకు తీయడమే ఈ కళా ఉత్సవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం విద్యార్థులు లంబాడి నృత్యం చేసి ఉపాధ్యాయులను విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవ, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, విద్యా వాలంటీర్ నిడిగొండ అక్షయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల

# నిర్లక్ష్యంతో ఉంచి ఉన్న ప్రమాదం



పులివెందులకదిలించే వార్త/ సెప్టెంబర్ 16: పులివెందుల పట్టణంలోని స్థానిక కదిరి రోడ్డులో గల ఫుట్ పాత్ పై విద్యుత్ శాఖ అధికారులు వదిలివేసిన విద్యుత్ స్తంభం పాదాచారులకు పెను ప్రమాదంగా మారనుంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పట్టణ ప్రజలు ఈ ఫుట్ పాత్ పై వాకింగ్ చేస్తూ ఉంటారు. చీకట్లో పొరపాటున విద్యుత్ స్తంభం కాలికి తగిలి కిందపడితే ప్రాణాలకే ప్రమాదంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఓర్నాయనో.. మూత్రం వాసన వస్తుందా..? ఈ తీవ్రమైన వ్యాధులకు సంకేతం కావొచ్చు..

చాలా మందికి మూత్రం నుండి దుర్వాసన లేదా అసాధారణమైన వాసన సమస్య ఉంటుంది. కొన్నిసార్లు దీనికి కారణం సాధారణం.. కానీ ఈ వాసన అలాగే కొనసాగుతుంటే.. అది తీవ్రమైన ఆరోగ్య సమస్యకు సంకేతం కూడా కావచ్చు.. మూత్రం దుర్వాసన.. వ్యాధుల గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..మూత్రం నుండి వచ్చే అసాధారణ వాసన (దుర్వాసన) చాలా మందికి ఆందోళన కలిగిస్తుంది.. సాధారణంగా మూత్రం తేలికపాటిది.. దాదాపు వాసన ఉండదు.. కానీ కొన్నిసార్లు అది బలమైన, దుర్వాసన లేదా అమ్మోనియా లాంటి వాసనను వెదజల్లడం ప్రారంభిస్తుంది. మూత్రం నుండి వచ్చే వాసనతో పాటు, తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జనలో మంట లేదా నొప్పి, మూత్రం రంగులో మార్పు, కడుపు లేదా నడుము నొప్పి, అలసట %-% జ్వరం వంటి ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఈ సంకేతాలు శరీరంలో ఏదో ఒక రకమైన సమస్య లేదా ఇన్ఫెక్షన్‌ను సూచిస్తాయి.మూత్రం అసాధారణ వాసన వెనుక అనేక కారణాలు ఉండవచ్చు.. అత్యంత సాధారణ కారణం డీహైడ్రేషన్.. అంటే శరీరంలో నీరు లేకపోవడం. శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, మూత్రం మందంగా మారుతుంది.. దాని వాసన బలంగా, అసాధారణంగా (తీవ్ర దుర్వాసన) మారుతుంది. దీనితో పాటు, మన ఆహారపు అలవాట్లు కూడా మూత్రం వాసనను ప్రభావితం చేస్తాయి. జున్ను, ఉల్లిపాయ లేదా వెల్లుల్లి వంటి కొన్ని ఆహార పదార్థాలు మూత్రం వాసనను మార్చగలవు. దీనితో పాటు, మందులు %-% విటమిన్ సప్లిమెంట్లు కూడా మూత్రం వాసనను మార్చగలవు. స్త్రీలలో ఋతుస్రావం సమయంలో హార్మోన్ల మార్పులు కూడా మూత్రం వాసనను అసాధారణంగా చేస్తాయి. అందువల్ల, వాసన కొనసాగితే లేదా బలంగా మారితే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..మూత్రంలో దుర్వాసన ఏ వ్యాధి లక్షణం?..సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగంలో హెచ్‌ఓడీ డాక్టర్ హిమాన్షు వర్మ వివరిస్తూ.. మూత్రం వాసన అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు. అత్యంత సాధారణ సమస్య యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ .. దీనిలో మూత్రంలో బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణంగా మూత్రం బలంగా %-% దుర్వాసన వస్తుంది. డయాబెటిస్‌లో, శరీరంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు, మూత్రం దుర్వాసన రావచ్చు. కొన్నిసార్లు, మూత్రపిండాల వ్యాధి లేదా రాళ్ల కారణంగా మూత్రం లోహంలాగా వాసన రావచ్చు. దీనితో పాటు, కాలేయ సమస్యలు కూడా మూత్రంలో దుర్వాసనకు కారణమవుతాయి. మూత్రంతో పాటు నొప్పి, మంట, మూత్రం రంగు మారడం, తరచుగా మూత్రవిసర్జన, జ్వరం లేదా బలహీనత వంటి



సమస్యలు కూడా కనిపిస్తే.. అది తీవ్రమైన పరిస్థితికి సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని పరీక్షించాలి.మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి తగినంత నీరు త్రాగాలి.. తద్వారా మూత్రం పలుచగా మారుతుంది. దీంతో దుర్వాసన తగ్గుతుంది. పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోండి. మీకు తరచుగా మూత్రవిసర్జన లేదా మంట వంటి సమస్యలు ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, ప్రాసెస్ చేసిన ఆహారాలను అధికంగా తినకుండా ఉండండి.మధుమేహం లేదా మరే ఇతర వ్యాధితో బాధపడుతున్న రోగులు.. ఎప్పటికప్పుడు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేయించుకోవడంతోపాటు.. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.ఏదైనా ఔషధం లేదా సప్లిమెంట్ తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి.. ఎలా పడితే అలా మందులు తీసుకోవద్దు..మీకు ఏమైనా సమస్యలుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించండి..

# లివర్ సమస్యలున్న వారు పసుపు తినొచ్చా..? ఒకవేళ తింటే ఏం జరుగుతుంది..

మన శరీరానికి కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం.. ఇది శరీరంలోని అనేక ముఖ్యమైన విధులకు సహాయపడుతుంది. కాలేయ వ్యాధులు ఉన్న రోగులు తమ ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అటువంటి పరిస్థితిలో వారు పసుపు తినాలా..? వద్దా..? అనే సందేహం వ్యక్తమవుతుంది. ఈ విషయంలో నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి. లివర్ సమస్యలున్న వారు పసుపు తినొచ్చా..? ఒకవేళ తింటే ఏం జరుగుతుంది..కాలేయం మన శరీరంలోని అతిపెద్ద అంతర్గత అవయవం.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది శరీరం నుండి విష పదార్థాలను తొలగిస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది.. శక్తిని ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. ఇది రక్త పరిమాణం, ప్రోటీన్ స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. కాలేయం దెబ్బతినడం అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. అధికంగా మద్యం సేవించడం, జంక్ ఫుడ్, నూనె %-% కారంగా ఉండే ఆహారం, ఊబకాయం, హెపటైటిస్ వైరస్, దీర్ఘకాలిక మందుల వాడకం, హార్మోన్ల అసమతుల్యత అన్నీ కూడా కాలేయ సమస్యలను పెంచుతాయి. దీనితో పాటు, తగినంత నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి తప్పుడు జీవనశైలి అలవాట్లు కూడా కాలేయాన్ని బలహీనపరుస్తాయి. కాలేయం సరైన జాగ్రత్త తీసుకోకపోతే, ఈ అవయవం క్రమంగా ప్రభావితమవుతుంది.. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక్కోసారి అత్యవసర పరిస్థితికి కూడా దారితీయొచ్చు..కాలేయం దెబ్బతినడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయి. అత్యంత సాధారణ సమస్యలు ఫ్యాటీ లివర్, కామెర్లు, హెపటైటిస్, సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్.. ఫ్యాటీ లివర్‌లో, లివర్ కణాలలో కొవ్వు పేరుకుపోతుంది.. ఇది దాని పనితీరును ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. కాలేయానికి వాపు, నష్టం కలిగిస్తుంది. లివర్ సిర్రోసిస్‌లో, ఆరోగ్యకరమైన కణాలు ప్రభావితమవుతాయి. ఈ వ్యాధులు అలసట, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, చర్మం %-% కళ్ళు పసుపు రంగులోకి మారడం, వాపు, జీర్ణ సమస్యలు వంటి సమస్యలను కలిగిస్తాయి. తీవ్రమైన లివర్ దెబ్బతిన్న సందర్భంలో, శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోతాయి. ఇది మెదడు %-% ఇతర అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో లివర్ రోగులు పసుపు తినొచ్చా..? లేదా..? నిపుణులు ఏం చెబుతున్నారు.. లాంటి విషయాలను ఈ కథనంలో తెలుసుకోండి..కాలేయ వ్యాధులలో పసుపు తినొచ్చా..?ఢిల్లీలోని %=మీ% హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో %ూణ% ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తూ, పసుపులో కర్కుమిన్ అనే మూలకం ఉంటుందని, ఇది వాపును తగ్గిస్తుందని %-% యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని వివరించారు. పసుపు వినియోగం కొంతవరకు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అయితే, సిర్రోసిస్, హెపటైటిస్ లేదా కాలేయ వైఫల్యం వంటి తీవ్రమైన కాలేయ వ్యాధులలో పసుపును అధికంగా తీసుకోవడం హానికరం.. అందువల్ల, పసుపును తక్కువ పరిమాణంలో ఆహారంలో చేర్చడం



సురక్షితమని భావిస్తారు.. ఇంకా పాలలో చిటికెడు పసుపు లేదా కూరగాయలలో పసుపు జోడించడం వంటివి చేస్తారు.. అయితే.. దీనిని పెద్ద పరిమాణంలో తీసుకోవడం లేదా సప్లిమెంట్ల రూపంలో తీసుకోకుండా ఉండడం మంచిది.. దీనిని ఎల్లప్పుడూ పరిమిత పరిమాణంలోనే తీసుకోండి..కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని డాక్టర్ సుభాష్ అంటున్నారు. ఆకుకూరలు, ఓట్ మీల్, బార్లీ, బ్రౌన్ రైస్, పండ్లు వంటి సహజ ఫైబర్స్ అధికంగా ఉండే ఆహారాలు కాలేయాన్ని శుభ్రపరచడానికి.. మంచిగా పనిచేయడానికి సహాయపడతాయి. గుడ్లు, చేపలు, వేరుశెనగలు, పప్పుధాన్యాలు ప్రోటీన్ కు మంచి మూలం.. ఇది కాలేయాన్ని బలపరుస్తుంది. దీనితో పాటు, ఆల్కహాల్ %-% నూనె పదార్థాలను నివారించండి.. పుష్కలంగా తగినంత నీరు త్రాగండి.ఈ విషయాలను గుర్తుంచుకోండి..పసుపును పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి.పసుపు సప్లిమెంట్లు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. ఆల్కహాల్ %-% నూనె పదార్థాలకు దూరంగా ఉండండి.ఆరోగ్యకరమైన %-% పోషకమైన ఆహారం తీసుకోండి. తగినంత నీరు త్రాగండి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉండండి..మీ దినచర్యలో వ్యాయామం %-% యోగాను చేర్చుకోండి. వీలైనప్పుడల్లా నడవండి.. నడక ఆరోగ్యానికి చాలా మంచిది.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఈ రూట్‌లలో ప్రత్యేక రైళ్లు పొడగింపు!

దసరా, దీపావళి పండగలు సమీపిస్తున్న వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పండగల సమయాల్లో ప్రయాణికులకు సౌకర్య వంతమైన ప్రయాణాన్ని అందాలనే ఉద్దేశంతో.. పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల సేవలను మరో నెలపాటు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. దసరా, దీపావళి పండగలు సమీపిస్తున్న వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల గడువును మరోసారి పొడిగించింది. ఈ మేరకు ఆగస్టుతో ముగియనున్న గడువును నవంబర్ 24 వరకు పొడగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే శాఖ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ రైల్వేశాఖ నిర్ణయంతో పండగలకు సొంత ఊళ్లకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రయాణికులకు ప్రయాణం సులభతరం కానుంది.ప్రత్యేక రైళ్ల వివరాలు..తిరుపతి- సాయినగర్ షిర్డీ మధ్య రాకపోకలు సాగించే (07637/07638) నెంబర్ గల ప్రత్యేక రైళ్ల సేవలను నవంబరు 24 వరకు పొడగిస్తున్నట్టు రైల్వేశాఖ పేర్కొంది. అదేవిధంగా, నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య నడిచే (07219/07220) నెంబర్ గల ప్రత్యేక రైళ్లు కూడా నవంబరు 24 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.వీటితో పాటు హైదరాబాదు-కన్యాకుమారి మధ్య నడిచే (07230/07229) నెంబర్ గల ప్రత్యేక రైలు, కాచిగూడ-మధురై మధ్య నడిచే (07191/07192) నెంబర్లు గల ప్రత్యేక రైళ్లను సేవలను కూడా పొడగిస్తున్నట్టు రైల్వేశాఖ పేర్కొంది. అలాగే హైదరాబాదు-కొల్లాం మధ్య నడిచే (07193/07194) నెంబర్ గల ప్రత్యేక రైళ్లు తిరుపతి, రేణిగుంట మీదుగా నవంబరు చివరి



వరకు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు.

# కోట్ల మంది కస్టమర్లు..ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అరుదైన ఘనత..!

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తన 8 సంవత్సరాల సేవలలో 12 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుందని, బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా ప్రాసెస్ చేసి, దేశవ్యాప్తంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించిందని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రారంభమైనప్పటి నుండి, %ఖఠాదీ% ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా అవతరించిందని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (%ఖఠాదీ%) తన 8 సంవత్సరాల సేవలలో 12 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుందని, బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా ప్రాసెస్ చేసి, దేశవ్యాప్తంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించిందని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రారంభమైనప్పటి నుండి, %ఖఠాదీ% ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా అవతరించిందని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు మరియు 1.90 లక్షలకు పైగా పోస్ట్‌మెన్ మరియు గ్రామీణ డాక్ సేవక్‌ల (%+ణూ%) పరిధిని పెంచుకోవడం ద్వారా భారతదేశంలోని సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన మరియు విశ్వసనీయ బ్యాంకుగా అవతరించడంలో బ్యాంక్ కీలక పాత్ర పోషించింది. భారతదేశంలో సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన, విశ్వసనీయ బ్యాంకును నిర్మించాలనే దార్శనికతతో 2018లో ప్రారంభించింది మోదీ సర్కార్. భాగస్వామి సంస్థల సహకారంతో బ్యాంక్ ఎండ్-టు-ఎండ్ చెల్లింపులు, పెన్షన్ చెల్లింపులు, రిఫెరల్ టై-అప్‌ల ద్వారా క్రెడిట్ ఫెసిలిటేషన్, బీమా, పెట్టుబడి ఉత్పత్తులకు విస్తరించిందని మంత్రిత్వ శాఖ



తెలిపింది. డిజిస్మార్ట్, ప్రీమియం ఆరోగ్య సేవింగ్స్ ఖాతా, ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ వంటి కొత్త ఆఫర్‌లు కస్టమర్ సౌలభ్యం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ఆన్-డిమాండ్ లభ్యతకు కొత్త కోణాలను జోడించాయి. రుపే వర్చువల్ డెబిట్ కార్డ్, (ఆధార్-ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్), క్రాస్-బోర్డర్ రెమిటెన్స్‌లు, భారత్ బిల్‌పే ఇంటిగ్రేషన్ అట్టడుగు స్థాయిలో నిజంగా సమగ్రమైన ఆర్థిక సేవల ప్రదాతగా మార్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. విజయాలు భారతదేశంలో డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక చేరికను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని లక్షలాది మంది ప్రజలు అందుబాటులో నమ్మదగిన బ్యాంకింగ్ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

# జిల్లా పరిషత్ ఆఫీస్ ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరించారు

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** గతంలో ఇక్కడ జ్యోతిరావు పూలే గారి విగ్రహం ఏర్పాటు చేయగా, ఆయనతో కలిసి సమాజం కోసం అహర్నిశలు పోరాడిన సావిత్రిబాయి పూలే గారి విగ్రహం కూడా పక్కనే ఉండాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించాం. భారతదేశంలో గతంలో వర్ణ వివక్ష, కుల వివక్ష చాలా తీవ్రంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లోనే పుట్టి, పెళ్లి అయిన తరువాత కూడా సమాజానికి వెలుగుని అందించాలన్న ధ్యేయంతో సావిత్రిబాయి పూలే గారు ఉపాధ్యాయురాలిగా మారారు. పిల్లలకు చదువు చెప్పడానికి వెళ్తుంటే ఎంతటి అవమానాలు ఎదురైనా, దారిలో బురద చల్లినా, అవన్నీ లెక్క చేయకుండా పిల్లలకి విద్యాబోధన కొనసాగించారు. సమాజం మెరుగుపడాలని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారు. ఈ క్రమంలో ఆమె భర్త జ్యోతిరావు పూలే గారు కూడా





సంపూర్ణ సహకారం అందిస్తూ, వర్ణ వివక్షను, కుల వివక్షను నిర్మూలించేందుకు, వెనుకబడిన వర్గాలకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు అనేక సంస్కరణలు చేశారు. ఈ రోజు సావిత్రిబాయి పూలే గారి విగ్రహావిష్కరణ ద్వారా, వారి ఆశయాలను కొనసాగించాలి అనే సంకల్పాన్ని మరల గుర్తుచేసుకుంటున్నాం." ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీమతి బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శ్రీమతి ఎస్. మంగమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ శివ నారాయణన్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జడ్పీ సీఈవో శివశంకర్, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, పలువురు అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 14వ జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ








అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** జిల్లా ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలు వంటి అంశాలపై చర్చించడం జరిగింది. "జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలి. జడ్పీ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాలి. ప్రతి అధికారిణి, ప్రతి శాఖ, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా కృషి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్యం, ఇళ్ల నిర్మాణం, నీటిపారుదల, ఉపాధి హామీ పనులు, ప్రజా పంపిణీ వ్యవస్థ వంటి అంశాల్లో సమన్వయంతో ముందుకు సాగితేనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుంది. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను లోక్‌సభలో ప్రస్తావిస్తాను. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలతో సత్ఫలితాలు సాధించే దిశగా చర్యలు కొనసాగిస్తాను. ఆర్డిటి సమస్య విషయంలో ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కృషి జరుగుతోంది. ఈ సంస్థ కొనసాగి పేద ప్రజలకు విద్య, వైద్య రంగాల్లో సేవలు అందించేలా సమిష్టి కృషి కొనసాగుతుంది. జిల్లాలో మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి పేద, బలహీన, బడుగు వర్గాల విద్యార్థులకు మేలు చేకూరేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శ్రీమతి మంగమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ శివ నారాయణన్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జడ్పీ సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్యవిద్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీకు మంచి ఆరోగ్యం, సంతోషం కలగాలని, ప్రజాసేవలో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.




# ఇక హెల్మెట్ లేకుంటే నో పెట్రోల్.. ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం

దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి బైక్‌ను నడపాలని ప్రభుత్వాలు, పోలీసులు పదేపదే చెబుతున్నా చాలా మంది హెల్మెట్ ధరించడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పంపుల్లో ఇంధనం పోయవద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది..చీశీ నవశ్రీఎవ చీశీ ూవ్‌తీశ్రీ%: భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710